2.10 ఉర్దూలో వార్తలు
2.30 శాస్త్రీయ సంగీత్†
2.30 ఉచ్చతర ప్రాథమిక
పాఠశాలలకు (ఉర్దూ)
2.50 సుగం సంగీత్
3.00* ప్రసార సమాప్తి

రా॥ ప్రసారము III

8.00* సుబద్ధ సంగీత్†
8.15 Radio News Reel
8.25 వాద్య సంగీత్†
8.45 హిందీలో వార్తలు
9.00 చిత్రపట్ సే†
9.15 ఉర్దూలో వార్తలు
9.30 ఉర్దూలో కార్యక్రమము
10.00 మీరా వస్నే
10.30* జనగణమన, ప్రసారసమాప్తి

హైదరాబాద్-సి

245.9 మీ (1220 కిలో సై)
వివిధభారతి (రిలే)
[వివరాలు 7-వ పేజీలో]

మ॥ ప్రసారము II

11.45 For Upper Primary Schools
English lesson
12.05 ప్రసార సమాప్తి

ప్రసారము III

12.30* కార్మికుల కార్యక్రమము
1.00 షేక్ లాల్ సాహెబ్: నాదస్వరం
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 పసిడిపంటలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన
ప్రసార సమాప్తి

ప్రసారము IV

5.30 ఎస్. శ్రీనివాసరావు
5.55* స్థానిక ప్రకటనలు
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 బాలవిహార
కదంబ కార్యక్రమము
6.25 వ్యవసాయదారులకు
వార్తాప్రసారం
6.30 చిత్రతరంగిణి
7.00 తెలుగులో వార్తలు
7.15 పంటసీమలు
ప్రశ్నలూ-జవాబులూ
చెరువుల్లో చేపలు పెంచటం
ప్రసంగం
చేపలను వృద్ధిచేసి లాభం
పొందవచ్చు
పరిచయము
మార్కెట్ ధరలు
వాతావరణ వివరాలు
7.45 కొండా వెంకటప్పయ్య
పంతులుపై ప్రసంగం
8.00 ఉభయకుశలోపరి.
8.15 Radio News Reel
8.25 గానసుధ†
8.35 Today in Parliament
8.45 హిందీలో వార్తలు
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 లలిత సంగీతం
ఓ. ఎమ్ గోపాలరావు
9.30 అఖిలభారత రూపక
కార్యక్రమము
(హైదరాబాద్ నుండి రిలే)
10.00 స్వరాజ్య సమరం రూపకం
రచన: దాసురాజు
పుండరీకాక్షుడు
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ-బి

200 మీ (1500 కిలో సై)
వివిధభారతి (రిలే)
[వివరాలు 7-వ పేజీలో]

* సమయ సూచన † గ్రామఫోన్ రికార్డ్ ‡ మాగ్నెటిక్ రికార్డింగ్

గురువారం ఆగస్టు 14

శక 1891 శ్రావణ 23

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)
ఉ॥ 6-30 నుంచి 9.15 వరకు
31.28 మీ (9590 కిలోసై)
మ॥ 11-55 నుంచి 4-30 వరకు
60.98 మీ (4920 కిలోసై)
సా॥ 6-05 నుంచి రా॥ 11-00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00* వందేమాతరం, మంగళధ్వని
6-05 తుదిస్పొదల్ గళ్
6-30 నేటి కార్యక్రమ వివరణ
6-35 అరుళ్ వాక్కు
6-40 ఆంగ్లములో వార్తలు
6-45 మర్త వళి
6-55 అహింసయిన్ కుతల్
7-00 వాద్య సంగీతం: వయొలిన్ త్రయం
7-15 తమిళములో వార్తలు
7-30 టి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం
8-45 గీతమంజరి
9-15 ఆర్. భారతి
9-45 ప్రసంగం (తమిళం)
10-00 ఎమ్. ఎస్. వైద్యనాథన్
10-30 పామాలై
షేక్ చిన్నమౌలానా, నాదస్వరం
10-55 ఆంగ్లములో వార్తలు
11-00 ప్రసార సమాప్తి

ప్రసారము II

11-55 ప్రాంతీయ వార్తలు
12-00 జానపద గేయాలు
12-15 వాద్య సంగీతం
12-30 పారకాలలకు (తమిళం)
1-00 ఆర్. భారతి
1-30 చిత్రగానం
త్రై రాశి, అన్నుకరంగళ్ నల్ల నా వానా
1-40 వాద్యగోష్ఠి
1-55 వాతావరణ సూచన
2-00 తమిళములో వార్తలు
2-10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5-30* కార్మికుల కార్యక్రమము
6-00 విరామ సంగీతం
6-05 ప్రాంతీయ సెయిదిగళ్
6-15 కార్యక్రమ వివరణ
6-30 రూపకం (తమిళం) (తిరుచ్చినుంచి రిలే)
6-45 చిత్రగానం
దైవచయల్
తిల్లానా మోహనాంబాళ్
అసెమై పెత్
అంద్రుకండ ముగం
పునియభూమి
బొమ్మలాటం, శుభదినం
ముత్తువిప్పి
7-15 తమిళములో వార్తలు
7-30 వ్యవసాయదారులకు (తిరుచ్చినుంచి రిలే)
8-00 మెల్లిసై
8-15 Message by the Acting President on the eve of Independence Day (relay from Delhi) (followed by Tamil Version)
8-45 వాద్య సంగీతం:
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 దేశభక్తి గేయాలు
9-25 ఈ మానవు పాటః
సి. సరోజ. సి. లలిత
9-30 అఖిలభారత రూపక కార్యక్రమము (తమిళం)
10-15 చిత్రగానం
బొమ్మై, వాలిబ విరుందు
తాయిండ మనిదన్
ఎన్తంగై
10-30 గీతమాలిక
11-00 జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I
211.3 మీ (1420 కిలోసై)

6-55 వందేమాతరం, మంగళధ్వని
7-00 తెలుగులో వార్తలు
7-15 సంగీత మంజరి
పన్నిరుతిరుమురై పాడల్ గళ్
7-30 మద్రాస్ ఎ వలె
8-00 హిందీలో వార్తలు
8-15 ఆంగ్లములో వార్తలు
8-30 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
211.3 మీ (1420 కిలోసై)

1-00 Western music: Louis Armstrong All Stars
1-30 ఆంగ్లములో వార్తలు
1-40 మద్రాస్ ఎ వలె
1-50 తెలుగులో వార్తలు
2-00 ప్రసార సమాప్తి

బెంగుళూరు

ఉ॥ ప్రసారము I
491.8 మీ (610 కిలోసై)
భద్రావతి 375 మీ (800 కిలోసై)

6-30* వందేమాతరం
6-35 ప్రభాతదీప్తి
6-40 ఆంగ్లములో వార్తలు
6-45 కైతారిగె సంగీత

సా॥ ప్రసారము III
211.3 మీ (1420 కిలోసై)
(సా॥ 5-30 నుంచి 6-05 వరకు
60.98 మీటర్లపై కూడా)

5-30* Western music:
Trio in G Major: 4.496
Played by
Jean Fournier (Violin)
Antonio Janigro (Cello)
Paul Badura-Skoda (Piano)
6-00 ఆంగ్లములో వార్తలు
6-05 మద్రాస్ ఎ వలె
6-30 మహిళా మండలి
స్త్రీల కార్యక్రమము
గాంధీజీ అనుయాయులు:
అనిబెసెంట్
ప్రసంగం
మాలతి శందూర్
స్వాతంత్ర్య దిన విశిష్టత
ప్రసంగం
కనకదుర్గా రామచంద్రన్
7-00 తెలుగులో వార్తలు
7-15 సంగీత మంజరి
ఎమ్. తంగప్పన్
ఎమ్. ఎస్. రాజేశ్వరి
7-30 వాద్య సంగీతం: గోటువాద్యం
7-45 చిత్రగానం
8-15 మద్రాస్ ఎ వలె
8-35 Today in Parliament
8-45 హిందీలో వార్తలు
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 ఢిల్లీనుండి రిలే
9-30 టి. కె. విశ్వనాథ శర్మ: వయొలిన
మద్రాస్ ఎ. కన్నన్: మృదంగం
10-30 ఆంగ్లములో వార్తలు
10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-సి

193.5 మీ (1550 కిలోసై)
వివిధభారతి (రిలే)
[వివరాలు 7-వ పేజీలో]

6-50 ఐదిన కార్యక్రమ సూచన
7-05 గీతారాధన
7-20 లలితా శివరాం ఉభయకర్
7-45 కన్నడములో వార్తలు
8-00 హిందీలో వార్తలు
8-15 ఆంగ్లములో వార్తలు
8-30 హెచ్. కె. నారాయణ: దేవరనామ
8-45 చిత్రగీతె
9-00* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-30 ఆర్. కె. శ్రీకంఠన్: గాత్రం
1-00 మాలిని స్వామి దేవరనామ
1-10 కన్నడములో వార్తలు
1-20 హెచ్. ఆర్. మహాదేవ: భావగీతె
1-30 ఆంగ్లములో వార్తలు
1-40 సరస్వతి వి. రావు: దేవరనామ
1-50 హవామాన, ప్రసార సమాప్తి

ప్రసారము III

3-00* ఉన్నత పాఠశాలలకు
3-30* ప్రసార సమాప్తి

ప్రసారము IV

5-30 ఎస్. అనంతనారాయణ, పి. కె. నరసింహదాస్, డి. ఆర్. కేంద్రె కృతులు
5-45* కార్మికుల కార్యక్రమము
స్వాతంత్ర్య దినోత్సవ
6-00 ఆంగ్లములో వార్తలు
6-05 స్థానిక ప్రకటనలు
6-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు
6-30 చిత్రగీతె
6-45 గౌరీ కైశిని కృతులు
6-50 ప్రదేశ సమాచార
7-00 మహిళావృంద
నాటక
రచన: హెచ్. మహాదేవప్ప
7-15 కృషిరంగ
7-45 కన్నడములో వార్తలు
8-00 శ్రోతలుకోరిన పాటలు
8-15 ప్రకటించబడును
8-35 Today in Parliament
8-45 హిందీలో వార్తలు
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 బి. దేవేంద్రప్ప: వీణ
ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం: వయొలిన్
ఎమ్. ఎస్. రామయ్య: మృదంగం
ఎస్. శేషగిరిదాస్: కంజీర
ఎస్. ఎల్. సీతారామశాస్త్రి: ఘటం
10-30 ఆంగ్లములో వార్తలు
10-35 హవామాన, జనగణమన, ప్రసార సమాప్తి

శుక్రవారం ఆగస్టు 15

శక 1891 శ్రావణ 24

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిల్స్)
62.50 మీ (4800 కిలోసైకిల్స్)
ఉ॥ 6.30 నుండి 7.45 వరకు
42.02 మీ (7140 కిలోసైకిల్స్)
ఉ॥ 8.00 నుండి 9.00 వరకు
30.86 మీ (9720 కిలోసైకిల్స్)
మ॥ 11.45 నుండి 12.05 వరకు
మ॥ 12.30 నుండి 2.45 వరకు
62.50 మీ (4800 కిలోసైకిల్స్)
సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు

ఉ॥ ప్రసారము I

6.30 వందేమాతరం,
6.35 భక్తిరంజని
7.00 తెలుగులో వార్తలు
7 10 Running Commentary on the Flag Hoisting Ceremony at Red Fort (relay from Delhi)
8 10 హిందీలో వార్తలు
8 20 ఆంగ్లములో వార్తలు
8 30 విజయవాడ వలె
9 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12.30* కార్మికుల కార్యక్రమము
1.00 తరుణీమండలి స్త్రీల కార్యక్రమము
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 చిత్రసీమ*
1.50 తెలుగులో వార్తలు
2 00 వాతావరణ సూచన
పిల్లల ప్రత్యేక కార్యక్రమము
బాలలదే ఈ రాజ్యం
రూపకం
సమర్పణ: స్వాతి రాఘవరావు
పాల్గొనువారు:
లోకల్ చిల్డ్రన్స్ క్లబ్స్
2.45 ప్రసార సమాప్తి

ప్రసారము III

5.55* ప్రసార విశేషాలు
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 ఉర్దూలో కార్యక్రమము (హైదరాబాద్, కడప మాత్రమే)
6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం
6.30 శ్రీ.డా వెంకటప్పయ్య పంతులు-ఆయన దేశభక్తి ప్రసంగం
6.40 స్వాతంత్ర్య కానోదయం రూపకము
వి శాఖపట్నం
7.00 తెలుగులో వార్తలు
7.15 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)
7.30 చిత్రసీమ*
7.45 జనమంజరి
స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున కవి సమ్మేళనం
8.15 మాలతి పద్మనాభరావు
8.45 లలిత సంగీతం:
స్వాతంత్ర్య గీతాలు
8.45 హిందీలో వార్తలు (కడప,విశాఖపట్టణాలకు మాత్రమే)
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 విజ్ఞాన తరంగిణి
మనం సాధించింది ఏమిటి?
సింహావలోకనము
పాల్గొనువారు:
ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్య
వై. వి. రమణ
వి. నాగేశ్వరరావు
కె. ఎస్ సుబ్రహ్మణ్యం
నిర్వాహకులు
వెలూరి సహజానంద
9.45 సంగీత లహరి
ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్*
ఎమ్ బాలమురళీకృష్ణ
ఈమని శంకరశాస్త్రి: వీణ
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన
ప్రసార సమాప్తి

కడప

333.3 మీ (900 కిలోసైకిల్స్)
సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు
శనివారము మాత్రము
సా॥ 5.55 నుండి రా॥ 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసైకిల్స్)
సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలోసైకిల్స్)

ఉ॥ ప్రసారము I

6.30* వందేమాతరం
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సుగమ సంగీత్*

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిల్స్)

ఉ॥ ప్రసారము I

6.00* వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు
6.10 భక్తిరంజని
మాతృవందనం
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
6.50 పొలం పనులు
7.00 తెలుగులో వార్తలు
7.10 Running Commentary on Flag Hoisting Ceremony at the Red Fort (relay from Delhi)
8.00 [illegible] సంగీతం
8.10 హిందీలో వార్తలు
8.20 ఆంగ్లములో వార్తలు
8.30 షేక్ చినమౌలా సాహెబ్: నాదస్వరం
9.30 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12.30* కార్మికుల కార్యక్రమము
పిల్లి సంగీతం*
పినోటాల వీరయ్య
కదంబ కార్యక్రమము
విశేషాలు

7.00 శైలజా మహాబలేశ్వరకర్
7.30* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

2.00* వాద్య సంగీత్*
2.10 ఉర్దూలో వార్తలు
2.20 సుగం సంగీత్
2.30 యూనస్ హుస్సేన్ ఖాన్
3.00 ప్రసార సమాప్తి

రా॥ ప్రసారము II

8.00 మరాఠీ కార్యక్రమము
8.30 సుగం సంగీత్
8.45 హిందీలో వార్తలు
9.00 చిత్రపట్ సే*
9.15 స్వాతంత్రతాకే శీనవర్ష్ రూపకం (హిందీ)
రచన: రామ్‌నివాస్ శర్మ
9.30 ఉర్దూలో కార్యక్రమము
10.00 శైలజా మహాబలేశ్వరకర్
10.30 జనగణమన, ప్రసారసమాప్తి

హైదరాబాద్-సి

245.9 మీ (1220 కిలోసైకిల్స్)
వివిధభారతి (రిలే)
[వివరాలు 7-వ పేజీలో]

1.00 తరుణీమండలి
స్త్రీల కార్యక్రమము
స్వతంత్ర భారతములో విద్యా వతులైన యువతుల పాత్ర
గోష్ఠి కార్యక్రమము
నిర్వాహకులు:
ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 పసిడిపంటలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన,
స్వతంత్ర బాల
పిల్లల ప్రత్యేక కార్యక్రమము
సమర్పణ:
బాలక్రీడా నిలయం
నిర్వాహకులు:
నిడద కామేశ్వరరావు
2.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5 30 వి. లక్ష్మి
5.55* స్థానిక ప్రకటనలు
6.00 ఆంగ్లములో వార్తలు
6.00 ప్రాంతీయ వార్తలు
6.15 లలిత సంగీతం:
జనపదరాజుగారి గేయాలు:
టి. పూర్ణచంద్రరావు
6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారము (హైదరాబాద్ నుండి రిలే)
6.30 విశ్వశ్రుతం
స్వాతంత్ర్య గేయాలతో కూర్చిన రూపకం
7.00 తెలుగులో వార్తలు
7.15 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)
7.25 పంట సీమలు
మన స్వాతంత్ర్యము రూపకం
రచన: ఉషశ్రీ
మార్కెట్ ధరలు
వాతావరణ వివరాలు
7.45 జనమంజరి
సాహిత్య కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే)
8.15 ఆర్. సుబ్బారావు: వీణ
8.45 హిందీలో వార్తలు
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 హైదరాబాద్ వలె
9.45 హైదరాబాద్ వలె
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసైకిల్స్)
వివిధ భారతి (రిలే)
[వివరాలు 7-వ పేజీలో]

శుక్రవారం ఆగస్టు 15

శక 1891 శ్రావణ 24

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)
ఉ॥ 6-30 నుంచి 9.15 వరకు
31.28 మీ (9590 కిలోసై)
మ॥ 11-55 నుంచి 2-40 వరకు
60.98 మీ (4920 కిలోసై)
సా॥ 6-05 నుంచి రా॥ 11.00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00* వందేమాతరం, మంగళధ్వని
6-05 తుదిప్పాడల్ గళ్
6-30 నేటి కార్యక్రమ వివరాలు
6-35 అరుళ్ వాక్కు
6-40 ఆంగ్లములో వార్తలు
6-45 ఎస్. డి. గణేశన్: నాదస్వరం
7-15 అంజలిగీతం
7-30 గాంధీ అంజలి
7-55 విరామ సంగీతం
8 00 అన్నైకోర్వై †
ఎమ్. ఎమ్. దండపాణి దేశికర్
ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి
8-30 తమిళములో వార్తలు
8-40 విరామ సంగీతం
8-45 చిత్రగానం†
బిపతమ్మా, మంగళంపూ
కులవిళక్కు
తెకుడుత్త దైవం
తంగై, పెరుమాయి
అడిమైపెణ్, శాంతి నిలయం
9-15 ఎస్. నుతథి
9-45 స్వాతంత్ర్య దినోత్సవంపై
రూపకము
10-00 ఎస్. డి. గణేశన్: నాదస్వరం
10-30 మధుర సంగీతం
10-55 ఆంగ్లములో వార్తలు
11-00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము II

11-55 ప్రాంతీయ సెయిదిగళ్
12-00 కార్మికుల కార్యక్రమము
12-30 ఎస్. సుతథి
1-00 స్త్రీలకు (తమిళం)
1-30 చిత్రగానం†
కుంకుమం
పతక్కం పొన్నై, నాడోడి
1-40 వాద్యగోష్ఠి
1-55 వాతావరణ సూచన
2-00 తమిళములో వార్తలు
2-10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5-30* సంగీత సౌరభం
5-45 మిల్లిశై
దేశభక్తి గీతాలు
6-00 విరామ సంగీతం
6-05 ప్రాంతీయ సెయిదిగళ్
6-15 కార్యక్రమ వివరాలు
6-20 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం
శ్రీ ఎమ్. కరుణానిధి
(తమిళనాడు ముఖ్యమంత్రి)
6-45 నేయర్ విరుప్పం
శ్రోతలుకోరిన పాటలు†
7-15 తమిళములో వార్తలు
7-30 స్వాతంత్ర్యపోరాటంలో
(తిరుచ్చినుంచి రిలే)
8-00 ప్రసంగం (తమిళం)
8-15 శ్రోతలుకోరిన పాటలు†
8.45 Gandhiji and National Integration talk by Prof. Chandran Devanesan
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 ప్రత్యేక సంగీత కార్యక్రమము
సమర్పణ:
ఎ. నారాయణ అయ్యర్
టి. ఎ. త్యాగరాజన్
10-30 చిత్రగానం†
కుడియిరుంద కోయిల్
నెరవళి. పాలుం పళముం
మహారాణి. తనిప్పిఱవి
అక్కా తంగై, ఇలవిళక్కు
అన్నై యిల్లం
11.00 జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I

211.3 మీ (1420 కిలోసై)
31.28 మీ (9590 కిలోసై)
మ॥ 2-40 నుంచి 3-00 వరకు

6-55 వందేమాతరం, మంగళధ్వని
7-00 తెలుగులో వార్తలు
7 10 Running Commentary on the Flag Hoisting Ceremony at Red Fort (relay from Delhi)
8-10 హిందీలో వార్తలు
8-20 ఆంగ్లములో వార్తలు
8-30 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

211.3 మీ (1420 కిలోసై)

1-00 Western music:
Tonny Bennett
Johnny Guarineri Quintet
1-30 ఆంగ్లములో వార్తలు
1-40 మద్రాస్ ఎ నుంచి
1-50 తెలుగులో వార్తలు
3-00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

211.3 మీ (1420 కిలోసై)
(సా॥ 5.30 నుంచి 6.05 వరకు
60.98 మీటర్లపైగూడా)

5-30* Western music: Musical Horizon of U. S. A.
6-00 ఆంగ్లములో వార్తలు
6.05 మద్రాస్ ఎ నుంచి
6-10 దేశభక్తి గీతాలు
లలిత సంగీతం:
7-00 తెలుగులో వార్తలు
7- 5 టి. కె. వెంకటరామన్
7-45 గీతమాలిక
8-15 అంజలి
8-30 వాద్య సంగీతం:
వీణ, వయొలిన్
8-45 హిందీలో వార్తలు
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 ఢిల్లీనుండి రిలే
9-30 Western music:
Beethoven
Sonata No. 32 in C Minor
Played by Daniel Barenboim (Piano forte)
String Quartet in G Major
Played by the Amadeus Quartet
10-30 ఆంగ్లములో వార్తలు
10-35 వాతావరణ సూచన,
జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-సి

193.5 మీ (1550 కిలోసై)
వివిధభారతి (రిలే)
[వివరాలు 7-వ పేజీలో]

బెంగళూరు

ప్రసారము I

491.8 మీ (610 కిలోసై)
భద్రావతి 375 మీ (800 కిలోసై)

6-30* వందేమాతరం,
6-35 విభాతదీప్తి
6-40 ఆంగ్లములో వార్తలు
6-45 భక్తిగీత సంపుటి
6-50 ఇందిన కార్యక్రమ
మాహామాన
6-55 గీతారాధన
గాంధిస్మృతి
7-10 Running Commentary on the Flag Hoisting Ceremony at Red Fort (relay from Delhi)
8.10 హిందీలో వార్తలు
8.20 ఆంగ్లములో వార్తలు
8.30 రాష్ట్రవందన
8.50 కన్నడములో వార్తలు
9.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12-30* వనితావిహార
1-10 కన్నడములో వార్తలు
1-20 అలమేలూ గోపాల్: దేవరనామ
1-30 ఆంగ్లములో వార్తలు
1-40 ఎస్. ఎస్. రామన్: భావగీతె
1-50 హవామాన, ప్రసార సమాప్తి

ప్రసారము III

5-30 డి. ఆర్. బేంద్రే కృతులు
5-45* కార్మికుల కార్యక్రమము
6-00 ఆంగ్లములో వార్తలు
6-05 స్థానిక ప్రకటనలు
వాతావరణ సూచన
6-10 కథాకాలక్షేపం
6-40 చిత్రగీతె†
6-50 ప్రదేశ సమాచార
7-00 స్వాతంత్ర్య దిన ప్రత్యేక
కార్యక్రమము
7-15 గ్రామాంతర రేడియో గోష్ఠి
7-45 కన్నడములో వార్తలు
8-00 For the Universities
What Independence Day means to me
Interviews with Youths
8-15 సంగీతం
8-30 The Poetry of Aurobindo talk by Prof. Sisirkumar Ghose
8-45 హిందీలో వార్తలు
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం
మైసూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి
9-30 అఖిలభారత రూపక
కార్యక్రమము
సామాన్య మనుష్య
కన్నడకె: ఎమ్. ఆర్.
లక్ష్మమ్మ
10-00 ప్రత్యేక సమాచార దర్శన
10-15 టి. ఎ. అరుణాచలం:
నాదస్వరం
10-30 ఆంగ్లములో వార్తలు
10-35 హవామాన,
జనగణమన, ప్రసార సమా

ప్రసంగములు

హైదరాబాద్

ఆగస్టు 1 శు॥ రా॥ 7-45 లోకమాన్యుని సేవానిరతి
ప్రసంగం
(బాలగంగాధర తిలక్ వర్ధంతి
సందర్భమున)

,, 3 ఆది॥ రా॥ 8-15 భారతీయ దర్శనములు
మానవసేవ: వేదాంత దర్శనము
ప్రసంగం
గుంటేరావు హర్కారే

,, 5 మంగళ॥ రా॥ 9-15 హిందీ కథా సాహిత్యం
ప్రసంగం
ఎ. రామశాస్త్రి

విజయవాడ

ఆగస్టు 1 శు॥ రా॥ 8-15 మహావ్యక్తి లోకమాన్య తిలక్
ప్రసంగం
రాప్తాటి వెంకట సత్యనారాయణరావు

,, 5 మంగళ॥ రా॥ 8-00 గాంధీజీ జాతీయ వాదములోని
విశ్వజనీనత
ప్రసంగం
గ్రొవ్విడి లింగరాజు

,, 11 సోమ॥ రా॥ 9-45 మహాకావ్యాలలో వర్ణనల స్థానము.
ప్రసంగం
కొత్తపల్లి సీతారామరావు

మద్రాస్

ఆగస్టు 5 మంగళ॥ సా॥ 6-30 జాతీయసమైక్యత: పండుగలు
ప్రసంగం
వి. విశ్వంభరారెడ్డి

,, 12 మంగళ॥ సా॥ 6-30 గాంధీజీ అభిప్రాయాలు:
సాంఘిక సమైక్యత
ప్రసంగం
ఎస్. ఆర్. చందూర్

,, 14 గురు॥ సా॥ 6-30 స్వాతంత్ర్య దిన విశిష్టత
ప్రసంగం
రాయవరపు రామచంద్రన్

నాటికలు, రూపకములు

హైదరాబాద్

ఆగస్టు 2 శ॥ రా॥ 7-45 విషాదాంత—సుఖాంతం నాటిక
రచన: వి. శ్రీనివాసరావు

,, 9 శ॥ రా॥ 7-45 పంచరూపాయల నోటు నాటిక
రచన: వి. నారాయణరావు

,, 14 గురు॥ రా॥ 10-00 స్వారాజ్య సమరం రూపకము
రచన: డి. పుండరీకాక్షుడు

విజయవాడ

ఆగస్టు 1 శు॥ మ॥ 11-45 వీరనారి రూప్సీ రూపకం
రచన: వి. శివరామారావు

,, 6 బుధ॥ రా॥ 7-45 కలిసి జరుపుదాం నాటిక
రచన: అంగర సూర్యారావు

,, 12 మంగళ॥ రా॥ 9-30 వర్ధించిన విస్తరి నాటిక
రచన: పురాణం సుబ్రహ్మణ్యశర్మ

మద్రాస్

ఆగస్టు 6 బుధ॥ సా॥ 6-30 నాకూ అమ్మ ఉంది నాటిక
రచన: డి. విశాలాక్షి

,, 11 సోమ॥ సా॥ 6-30 ప్రేమ జీవులు నాటిక
రచన: ముక్కామల కృష్ణమూర్తి

,, 13 బుధ॥ సా॥ 6-30 అన్నా దమ్ములు నాటిక
రచన: ఎస్. సుబ్బారావు

బెంగళూర్—బి
365.9 మీ (820 కిలోసై)
వివిధభారతి (బిబి)

ప్రసారములు I ఉ॥ 7-00 నుండి 9-30
,, II ,, 10-15 నుండి 12-30
,, III మ॥ 2-00 నుండి 5-30
,, IV సా॥ 6-30 నుండి 10-40 వరకు
శనివారం శుక్రవారం IV ప్రసారం రా॥ 11.10 గంటలవరకు

సంగీత కచేరీలు

హైదరాబాద్

ఆగస్టు	3	ఆ॥	రా॥	9-15	రాగం, తానం, పల్లవి: సి. హెచ్. భాస్కర్ ఎస్. ఎస్. శర్మ: వయొలిన్
..	8	శు॥	రా॥	9-30	వి. సరస్వతి: వీణ యెల్లా వెంకటేశ్వరరావు: మృదంగం
..	10	ఆ॥	ఉ॥	8-30	మీనాక్షి రామనాథన్ ఎ. మురళీకృష్ణ: వయొలిన్ ఎస్. హెచ్. కృష్ణన్: మృదంగం

విజయవాడ

ఆగస్టు	1	శు॥	రా॥	9-30	ద్వారం దుర్గాప్రసాదరావు: వయొలిన్ కె. హనుమంతరావు: మృదంగం
..	10	ఆ॥	రా॥	9-15	రాగం, తానం, పల్లవి: ఎస్. ఆర్. జానకిరామన్ ఎన్. సి హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్ కె. హనుమంతరావు: మృదంగం

మద్రాస్

ఆగస్టు	1	శు॥	రా॥	9-15	రాధ, జయలక్ష్మి ఎమ్. చంద్రశేఖరన్: వయొలిన్ గురువాయూర్ దొరై: మృదంగం
	2	శ॥	ఉ॥	8-00	బూదలూర్ కృష్ణమూర్తిశాస్త్రి: గోటువాద్యం వరహూర్ ముత్తుస్వామి అయ్యర్: వయొలిన్ కారైక్కుడి ముత్తుఅయ్యర్: మృదంగం
..	3	ఆ॥	సా॥	4-30	మరుత్తువక్కుడిరాజగోపాలఅయ్యర్ తిరుచ్చి బాలసుబ్బరాయుడు: వయొలిన్ ఎమ్. ఎన్. కందస్వామి: మృదంగం
..	4	సో॥	రా॥	8-45	రాగం, తానం, పల్లవి: మారెళ్ళ కేశవరావు: వయొలిన్
	7	గు॥	ఉ॥	7-30	టి. కె. రంగాచారి ఎమ్. చంద్రశేఖరన్: వయొలిన్ పాల్ఘాట్ రఘు: మృదంగం ఎమ్. ఎన్. కందస్వామి: కంజీర ఆర్. ఎస్. కృష్ణమూర్తిరావు: ఘటం
..	8	శు॥	ఉ॥	8-00	రాగం, తానం, పల్లవి: టి. వి. సహస్రనామం ఆర్. కె. వెంకట్రామశాస్త్రి: వయొలిన్ కోయంబత్తూర్ ఎన్. రామస్వామి: మృదంగం
	10	ఆ॥	సా॥	4-30	సులోచనా పట్టాభిరామన్ టి. కేశవులు: వయొలిన్ పి. శ్రీనివాసన్: మృదంగం
..	12	మం॥	ఉ॥	7-30	సేలం డి. చెల్లం అయ్యంగార్ వి. గోవిందస్వామి నాయకర్: వయొలిన్ మద్రాస్ ఎ. కన్నన్: మృదంగం
..	15	శు॥	ఉ॥	8-00	ఇశై కోవై: ఎమ్. ఎమ్. దండపాణి దేశికర్ ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి

బెంగళూర్

ఆగస్టు	3	ఆ॥	ఉ॥	8-30	అనూర్ సూర్యనారాయణ టి. ఎస్. తాతాచార్: వయొలిన్ వి. వి. రంగనాథన్: మృదంగం ఎస్. శేషగిరిదాస్: కంజీర
..	7	గు॥	రా॥	9-15	సీతాలక్ష్మి వెంకటేశన్ డి. సూర్యప్రభ: వయొలిన్ టి. కె. పయ్యావూరి దేవర్: మృదంగం
..	10	ఆ॥	రా॥	9-45	రాగం, తానం, పల్లవి: ఎస్. వి. కేశవమూర్తి ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం: వయొలిన్ కె. ఎస్. గోపాలరావు: మృదంగం ఎస్. ఎల్. సీతారామశాస్త్రి: ఘటం

తిరుచ్చి

ఆగస్టు	5	మం॥	రా॥	9-15	ఇంజిక్కుడి ఇ. కె. పిచ్చైకన్ను పిళ్లై: నాదస్వరం
..	10	ఆ॥	ఉ॥	9-15	తిరుగోకర్ణం ఎస్. ఉలగనాథన్: వయొలిన్

ఏముంది....

విలాసాలు శికారాలు
విసుగెత్తే ఒకే పని
సోమరితన ముద్యోగం
జేబులనిండా నోట్లూ.
బొద్దెయింగవి ఎవడ
గాధ లేవీ బుట్ట
సాధనే ఎఱుగనీ
బొబ్బలుబ్బిన బలము.
టీ తర్వాతా ఇస్పే
టాసులు పిడసా తీక్
టాటుగా షోకూ ఆ
నాక క్లబ్బులో బల్సా
సినిమా సంగీతం నృ
త్యం విలాసినీ బృందం
తెల్లవారు జాము నిద్ర
పదిగంట్లకు బెడ్ కాఫీ.
అంతా ఊహాగానం
అంతా స్వప్నోద్యానం
చేసిన దేముంది ఆహా
చేసే దేముందీ

ఉన్నమాట

ఉన్నమాట అన్న
ఉన్న ఊరచ్చిరా
దన్నమాట ఆ పెద్ద
అన్నమాట
అచ్చిరాదటంటు
అనకుండవచ్చునా?
విప్పు ఒడిపి దాచ
పేర్తు పెట్లూ
మాట పెదసుగాది
మనసు మెత్తన అన్న
మాట లోపలున్న
మర్మ మిదియె
గుండెగోని పూల
చెండు ముఖ్యము కాని
పెదవిమీది తేనె
పదము కాదు

ఆప్త వాక్యం

ఏమిటో అద్భుతంగా చెప్పలేంగానీ
ఎక్కడో మర చెడిపోయింది
ఏదో విన ఆగిపోయింది.
ఈ కీలుగుర్రం కదిలించే
ఏ మీట వాలో గాడితప్పింది.
కాకపోతే దేశంలో హాయి
వాకలు చేసినా కనిపించదేమిటి?
మూళ ముష్టి తిండిగింజల కోసం

స్వీయ కవిత

విద్వాన్ విశ్వం

కోశాలు బాకాలు దేనికి?
ఆ మూల కఱవు
ఈ మూల దుర్భిక్షం
ఇంకోమూల వరదలు
మరోమూల ఎండిన చేలు,
ఒక్కమూఱు ఉప్పెనలు
ఇంకొక్కమూఱు గాలివానలు
మరొక్కమూఱు బీటలువారిన నేలలు
మలల మలల వడగాడ్పులు
ఒకచోట అత్యాధునిక పరిశ్రమలు
ఇంకొకట అతిప్రాచీన ఆటవిక వృత్తులు
మఱొకచోట ఱాలు కొడుతున్న చేతులు
అచ్చోట అణువును బ్రద్దలు చేస్తున్న అద్భుత
మంత్రాలు
అటు చూస్తే అంతెత్తు మేడలు
ఇటు చూస్తే ఇఱుకు బొటియలు
ఇంకెటో చూస్తే పొలగార బాటలు
ఇంకిట చూస్తే కంపల కాలిబాట బీటలు
ఒకే బాటపై అటు బారులు తీరిన కారులు
ఒకే దారిపై ఇటు మనుమ ఈడ్చుక వెళ్ళే
బళ్ళ బరువులు
శకటాల మకుటాలపై ఆదిమానవ రూపాలు
వికృత విటంకాలపై ముద్దుగుమ్మల కమ్మని
పాపాలు
ఒకవంక బక్క పీనుగులు
ఇంకొక వంక దుక్క ఇన్పయెడ్లు
ఆవంక మూసిన ముతక పేలికలు
ఈవంక పూసిన జిల్లిపొర వలువలు
ఏమిటో ఈ దేశం ఇలా అయిపోయిందేమిటి?
ఏమిటీ పరస్పర వైరుధ్యం?
ఏమిటీ అన్యోన్య వైషమ్యం?
ఇదంతా విరోధాభాసమా?
ఏదీ అలా కనిపించదే?
భిన్నత్వంలో ఏకత్వం
వన్నెకెక్కిన మాటేకాని
భిన్నత్వం కనిపించినంత
కన్నులకు ఏకత్వం కానరాదే?
ఏదీ ఆ ఏకత
ఏదీ ఆ నలుసు
ఏదారి పట్టిపోయింది?
ఎవరు పై విలాసం చెప్తాను:
ఏమిటో తమ్ముడూ ఏదో బెంగగా ఉంది
ఏదో దిగులుగా ఉంది. ఏమిటో ఇదిగా ఉంది.
నాకూ లోకం నాకం అవుతుందనే నమ్మకముంది
నాకూ లోకం నాకం కావాలనే ఆశ ఉంది
నాకూ ఆనందం వేగీతుల వినిపించాలని
నాకూ సౌభాగ్యం వేయిపాయల మెలికెత్తాలని
నాకూ సౌఖ్యం వేయి తీగల మొగ్గవేయాలని
నాకూ స్వాతంత్ర్యం వేయి గుండెల ఊరాలని
నాకూ అవన్నీ అలా కావాలని
ఆ కమ్మని కల కనాలనే ఉంది
ఆ కల నిక్కం కావాలనీ ఉంది
అయినా తమ్ముడూ అది వాస్తవానికి
అల్లంతదూరంలో ఎక్కడా లేదు
అనినా అనకున్నా అది
అనంతదూరంలో లోకాలకావల
కనీ కనిపించని బయల్లో ఎక్కడుందో
అందుకనే ఈ ఆవేదన
అందుకనే ఈ నివేదన.
అవునిదంతా అబద్ధం కావాలనే ఉంది
అవునిదంతా అసత్యం అనాలనే ఉంది
అయినా ఇది పచ్చి నిజం
అయినా ఇది పరమసత్యం
అదే నా బాధ
అదేనయ్యా ఈ గాథ.
ఆకాంక్షల డొక్కలో తన్ని
ఆకసంపై ఆగమేఘాల మీద
ఆవేగం మించిన వేగంతో
అలా దాటు తీసి తీసి
అలసి సొలసి వాలుకుర్చీలో
అరమోడ్పు కనులలో
ఆనంద పరాకాష్ఠను
అనుభవిస్తున్న
అతనికి
అద్దాల గాన్ల కేక
అపశ్రుతిగానే వినిపిస్తుంది!
సమశీతల సౌధంలో
విమల వజ్రకుట్టిమంపై
కనులవి రత్నకంబళంపై
సుమపేశల కల్పనలో
భ్రమతీర్చుకుంటున్న
అతనికి
అట్టడుగున నడిచే బండల
గుట్టలలో పుట్టలలో
పుట్టల పొట్టలలో
కట్టలు కట్టలు కట్టుకొని
పెట్టచేసి వికృతంగా
గట్టిగా వేసే బాధ కేకలు
తట్టుకొన పీటలేని అల్లరిగా మనసుకు
తట్టి తీరుతుంది.
ఆకలికి జీవితాలను అంకితమిచ్చివేసి
చీకటికి మనుగడలను సిద్ధాన్నం చేసివేసి
కోశాలను బ్రదుకులను చోప్పదారులను చేసి

ఏకంగా ఇక్కడే నరకం సృష్టించుకున్న
చీకురాళ్ళ సెగపు మంటలు
చాతుల్లా పైకి లేచి
ఆక్రోశిస్తే
నాల్కలను చాపితే
అది అర్థం లేని దురంతకంగా
ఆపి తీరవలసిన దుర్మార్గంగా
నేలబెట్టి కలచాయవలసిన ఒంద్యక్రియగా
ప్రపంచాన్ని తగుల బెట్టే
పాశవ విజృంభణగా
శాంతిని విధ్వంసం చేసే పైశాచిక ప్రక్రియగా
కనిపిస్తుంది
వినిపిస్తుంది.

చల్లగా మెల్లగా
పల్లకామ ఒకా డోలికగా
వెల్లి విరిసిన వెన్నెలగా
తెల్లటి పాలగా చిక్కని మీగడగా
అల్లుకొన్న జాజి పందిరిగా
పిల్ల తెమ్మెరల ఎమ్మెగా
చల్లగా హాయిగా
మెల్లగా హేలగా
ఉల్లాసం ఉత్సాహం పెనవేసుకున్న రహస్య
సల్లాపంగా ఉన్న జీవులకు
మమ్మా మసీ దుమ్మా ధూళీ
కశ్మలం కల్మషం
రోగాలూ రొప్పటలూ
చావులూ శ్మశానాలూ
పస్తులూ అస్తులూ
కిస్తీలకు కస్తీలూ
వాటికై
వేస్తున్న వేలాలూ
ఆస్తమయ నం ఆక్రోశాలూ
అసలు అర్థమవుతాయా?
అదెలా సాధ్యం తమ్ముడూ
అసాధ్యమని కేవలం
దుస్సాధ్యమే కాదు.
చెక్కుబుక్కులు బొక్కుతున్నవారికి
అక్కుపక్షుల భిక్షాటనం
తిక్కరేపుతుంది
హాయిగా ఉన్నవారికి
చేయెగ్గి అర్థించడం
కాకిగోలగా గోల
కష్టంగా వినబడుతుందా?
సమధర్మం సమధర్మమని
హమేషా అనేవారికి
సమధర్మమంటే ఏమిటని ప్రశ్నిస్తే
సత్వరహిత వర్తనంగా తప్ప
సరుంగా వినబడుతుందా?
అందుచేతే ఎవరిగోల వారిదిగా

అంధప్రవాహంగా అగోచరంగా
అయోమయంగా అర్థరహితంగా
అవ్యక్తంగా అతివ్యక్తంగా
అదిగా ఇదిగా అనర్థకంగా
పదింటిగా జరిగే ముదురుసన్నిపాతంగా
ఏదేదిగానో వినబడుతుంది.
మృదవంగా వినబడదు
మధురంగా కనబడదు
అందువల్లనే వారికి వీరాక్కు ... దదు
అందువల్లనే వారితీరు వీరు పొందరు
అందువల్లనే వారికి వీరు బెరుకుబొమ్మ
అందువల్ల వీరు వారు బదసికలు.
ఎవరి ధోరణి వారిది
ఎవరి పైబడి వారిది
ఎవరి ద్వంద్వం వారిది
ఎవరి లక్ష్యం వారిది.
తూర్పు తూర్పే పడమర పడమరే
అయినా కాకపోయినా
పైవారు వారే కింది వీరు వీరే
గగనం గగనమే
పాతాళం పాతాళమే
అంతవరకు ఖాయం.

ఈ పరస్పర విరుద్ధ శక్తుల
ఇంగితమ్మెరిగిన సమన్వయం
ఎప్పుడు జరుగుతుందంటే
ఎప్పుడో జరగక తప్పదు
ఎప్పుడో ఒకప్పుడు.

ఎటొచ్చీ అందుకో ఏదో ఒక తీరు
ఎంతబాగా లోకమడుస్తుందో
అంతబాగా అంత త్వరగా
అంత ఇదిగా ఈ సమన్వయం

అవతరిస్తుంది తమ్ముడూ అవతరిస్తుంది.
అంతవరకూ ఈ విపరీత విరుద్ధ చిత్రం
అలా కెక్కిరిస్తూనే ఉంటుంది మానవతను.

సమన్వయం సమన్వయం అంటున్నాం
సమన్వయమంటే ఏమిటి?
సమన్వయమంటే తలకిందుల సమ్మిశ్రణమా?
సమన్వయమంటే క్షీరనీర సంయోజనమా?
సమన్వయమంటే క్రిందివారి పీకనొక్కడమా?
సమన్వయమంటే పైవారిని సమాధిచెయ్య
విద్వడమా?
సమన్వయమంటే మేడలు మేడలే
గోయాలు గోయాలే అవడమా?

సమన్వయమంటే భుజబలంముంచు
బోర్లాపడటమా?
సమన్వయమంటే ఏమిటి?
ఏది సమన్వయం తమ్ముడూ ఏది?

అందులో ఏదో ఒకటి జారి ఆమకోవాలి
సరే అది శరణాగతి పొందాలి
అంతేకాని మీదుమీదుగా క్రిందుక్రిందుగా
సమన్వయం చెందడం సమధర్మం నెలకొనడం
సాధ్యమయ్యేదా? సరిపడేదా?
మూటలు మూలకే ఉండి
తాటలూడి పోయినట్టె
చోటులచోటే ఉండి
సమన్వయం ఎలా సాధించగలరు?
సమధర్మం ఎలా నెలకొల్పగలరు?

అదంతా ఓమాటల హోరయలు
అదంతా ఓమాయల మొ..లు
అదంతా ఓ ఊకదంపు బయలు
అదంతా పట్టి ఊపల పొగ
అదంతా పట్టి ఆశల సెగ
అదంతా రంగుపూసుకున్న పగ
అదంతా అనాదిగా తిరుగుతున్న గానుగ
అలనాడే చచ్చిపోయిన పట్టి పీనుగ.

అన్నెన్నో ఎంత కతో వాక్కులివి అవి
అమాంతం చెవులు మూసుకుంటున్నావా?
అవును తమ్ముడూ కొన్ని నిజాలు
అతి కఠోరాలు అతి క్రూరాలు అతి విష్ఠురాలు

అలా కటుభాషలాడటం నాకూమాతం ఇష్టమా?
అలనల్లన ఛలోక్తులాడి నవ్వుతో దుమ్ముదుల్లడం
తరిబట్టలతో గొంతులు కోయడం
ఎదదకెందుకో రుచించదు తమ్ముడూ నా యీ
ఎదదకు రుచించదు.

నిజమెప్పుడూ కటువే కఠోరమే
నిజమెప్పుడూ తీక్షమే నిష్ఠురమే
నిజమెప్పుడూ అంతే గనుక
నిజం చేదయినా తియ్యని అబద్ధంకంటె
నిజంగా వేయిపాళ్లు మెరుగని
చెప్తున్నాను నిజం తమ్ముడూ
చెప్తున్నాను నిజం
ఆప్తవాక్యమిది తమ్ముడూ
ఆప్తవాక్యం.

అవునమకుంటే చెవియొగ్గి విని
దవుదవ్వలకు ఆలోచిదు
కాదనుకుంటే నీ చేతిలోనే ఉంది నీవ
అటు తిప్పివేస్తే నీకిది వినిపించదు.

హాయిగా నగరికలలతో
నీయా కోరికలు పండించుకో
నా యీ సత్యాన్ని అంటి చూడో
కళ్లు మూసుకొని కలలు కంటూ
కళ్లు చాపుకొని పండుకో
కాదూ ఆలకించు ఇది ఆప్తవాక్యం తమ్ముడూ
ఆప్తవాక్యం ఇది ఆలకించు.

సిస్టర్ డల్సి

(3-వ పేజీ తరువాయి)

ఒకరోజు చిత్రమైన సంఘటన జరిగింది. బహియాలోని మోటార్ల కార్పొరేషన్ ప్రతినిధి ఒకతనికి రోడ్డు మీద స్పృహతప్పి పడిపున్న ఒకావిడను కాపాడాలని కరుణకలిగింది. యాంబులెన్సుకోసం రోజంతా ప్రయత్నిస్తూనే వున్నాడట కాని దొరకలేదు పాపం తెలిసినవారెవరో సిస్టర్ డల్సి పేరు చెప్పి ఆమెకు తెలియజెయ్యమన్నారట ఫోన్ అందుకుందో లేదో వెంటనే ప్రత్యక్షమైంది. ఆ అపద్బాంధవి, ఒక ట్రక్‌లో వేసుకుని ఆమెను తన శరణాలయానికి తీసుకొచ్చింది. వెంట ఆ మోటార్ కంపెనీ అతను— పేరు విలియమ్ బ్రొకా కూడా ఉన్నాడు. అక్కడి పరిస్థితులన్నీ పరిశీలనగా పరీక్షించిన అతను తరువాత అన్నాడు "సిస్టర్ డల్సి చేసే సేవ తల్చుకుంటే, నన్ను చూసి నేనే సిగ్గుపడిపోయాను. నాలోజివారికి. ఆమె చేసేదాంట్లో వెయ్యోవంతైనా చెయ్యలేకుండా అని సిగ్గుపడిపోయాను".. అని.

ఆ తరువాత మరికొన్ని వారాలకే బ్రొకా ధర్మకర్తల కమిటీ ఒకటి ఏర్పాటు చేశాడు. బహియాలోని అమెరికన్ క్లబ్ మెంబర్లను అందులో ప్రవేశపెట్టేరు తరువాత వెంటవెంటనే అనేక స్థలాలనుంచి అన్నిరకాల వస్తువులు, ఆ అనాధశరణాలయానికి అందుతూ వచ్చాయి ప్రపంచ వైద్య సహాయ సంస్థవారు మందులు, ఫుడ్ ఫర్ పీస్ సంస్థ ఆహారం, మిల్క్ ఫర్ మిలియన్‌వారు యింకా అనేకమైన సంస్థలు, రకరకాలుగా తమ సహాయాన్ని అందచేశారు. ఆహారం, మందులు, ధనంకూడా అయాచితంగా వచ్చిపడేవి అయినా వారి అవసరాలన్నీ పూర్తిగా తీరలేదు. విలవ నీడలేని యీ విరాళాదారులకు ఒక ఆస్పత్రి లాటిది కట్టి, అక్కడ వారికి తగిన చికిత్స చేయించి, పని చేయకలిగిన వారికి అక్కడే పనియిచ్చి, జీతభత్తేలు ఏర్పాటుచేసి వారికి ఒక ఆశ్రయం ఒక ఉపాధి కల్పించాలని నిశ్చయించుకుంది సిస్టర్ డల్సి.

1959 వ సంవత్సరంలో తనకు ఒకప్పుడు తెలిపిన స్నేహితులను, స్థానిక ప్రభుత్వ అధికారులను సమావేశపరచి, సుమారు ఒక లక్షరూపాయల విలువ చేసే ఒక భవనం కట్టడానికి ఇంజనీర్లతో సంప్రతింపుల జరిపి, ప్రాతకోతలన్నీ పూర్తిచేశావని చెప్పింది. ఆమె సహాయం పొందిన శ్రామిక సంస్థ. కావర్పిన స్థలాన్ని దానం చేసింది. ఇంతటి బాధ్యతను పైనవేసుకున్నా, అది ఎలా నెరవేరుతుందా అన్న సందేహంకూడ లేకుండా వారితో అంది—నేను దేవుని మన సాకా అర్థించాను. యీ కార్యసాధనకు సాయపడమని మీరంతా కలిసి యిది సానుకూలం చేస్తారని ఆ భగవంతుడే నాకు నమ్మకం కలుగజేశాడు.... అని.

మరి ఏడునెలల తరువాత మూడంతస్తుల, 150 మంచాలు ఉన్న Albergue Santo Antonio అన్న

(తరువాయి ౹౹వ పుటలో)

ఆధునిక సాహిత్య ప్రయోజనాలు

(3-వ పేజీ తరువాయి)

శ్రయుడవుతున్నాడు. చెబుతున్న కథకంటే, మాటల చాటున స్పందించే కవి హృదయానికే ప్రాధాన్యం ఏర్పడుతున్నది

ఛందో రీతులు

శిల్ప దృష్టితో చూసినప్పుడు ఆధునిక సాహిత్యంలో రెండు మార్గాలు కనిపిస్తాయి. సంప్రదాయ సిద్ధంగా వస్తున్నటువంటి ఛందస్సులనే స్వీకరించి పూర్వ కాలపు పాత్రలో అతి నవీనమైన భావనల మధువు అందిస్తారు కొందరు. పూర్వకవులు ఏర్పరిచిన కట్టుబాట్లను కొద్దిగా సడలించి సవరించాలే కాని వాటిని పూర్తిగా తిరస్కరించటానికీ విధ్వంసక ధోరణిని అవలంబించటానికీ వీలు కాదంటారు. వీరు ప్రతిపాదించే భావాలు ఎంత కొత్తవైనప్పటికీ ఉపయోగించే ఛందోరీతులు అత్యంత ప్రాచీనంగా వుంటాయి. ఆధునికుల్లో మరికొందరు ప్రాచీన ఛందస్సుల సర్వ పరిధుల నుంచి బైట పడటానికి పెనగులాడుతారు. 'ఛందోబందోబస్తులన్నీ ఛట్ ఫట్ మని తెంచేస్తాం. డామిట్, ఏమిటిదంటే పొయెటిక్ పొయెట్రీ అంటాం." అనే ధోరణి అవలంబిస్తారు వీరు. కవితా వస్తువుకూ ఛందస్సుకూ అంతరంగికమైన సజీవసంబంధం వుందని వీరి విశ్వాసం. ఛందస్సు అనేది బైటినుంచి అతికించే అలంకారం కాదు. సజీవమైన భావము తనకు అనుగుణమైన రూపాన్ని, సమకూర్చుకుని విశిష్టమైన సహజశోభను వెలార్చగలదని ఆధునికుల ముఖ్య సిద్ధాంతం. ప్రాణవంతమైన ఒక చెట్టులోవున్న జీవశక్తి సహజంగా పుష్పాలుగా, ఫలాలుగా రూపొందినట్లుగానే సచేతనమైన భావంకూడా తనకు తగిన స్వరూపం ధరిస్తుందనే సిద్ధాంతం ఆధునిక సాహిత్య శిల్పానికి ప్రత్యేకమైన జవసత్వాలను సంతరించింది. భావానుగుణమైన ఒక లయవల్ల కవి ప్రయోగించే శబ్దాలు సార్థకత్వాన్నీ సౌందర్యాన్నీ సంపాదించుకోగలవు. Organic theory అనే ఈ సిద్ధాంతమే ఎన్నో ప్రయోగాలకు విప్లవాత్మక పరిణామములకూ దారితీసింది. సంప్రదాయాలను విడనాడి కొత్తదారులు తొక్కటానికి దోహదం కల్పించింది. ముక్తఛందస్సు, వచన గేయం ఇటువంటి ప్రయోగాల సత్ఫలితాలుగా ప్రపంచ సాహిత్యంలో స్థానం సంపాదించుకున్నాయి. సంప్రదాయానుగుణమైన రచనలు చేయగల సామర్థ్యం లోపించటంవల్లనే రచయితలు కొత్తదారులు తొక్కుతున్నారనుకోటం పొరబాటు. "ఛందస్సుల అభ్యాసమూ తెలియని వారు సవారీకి తయారు కాకూడదు" అని హెచ్చరించుకుంటూ నూతన భావాలకు తగినటువంటి ఛందస్సును అన్వేషిస్తారు ఆధునికులు. గద్యమూ పద్యమూ కాకపోయినా ఆ రెంటినీ మేళవించుకోగలిగిన హృద్యమైన రచనా విధానాన్ని సృష్టించుకోటానికి ప్రయత్నిస్తూ వుంటారు. గద్యానికి పద్యాన్నిచ్చి పెళ్లి చేస్తాం అంటారు. తమ ఆదర్శాల ఆకాంక్షలను పాఠకులకు చేరవేయగా తేవాలనే దీక్షతో సాహిత్య శిల్పంలో అపూర్వమైన ప్రయోగాలు చేసి అనల్పమైన కౌశలం ప్రదర్శిస్తారు. మాటలను మంటలుగా, మంత్రాలుగా పదునైన ఈటెలుగా హృద్యమైన పూలబాటలుగా ప్రయోగించి తమ భావాలకు ఒక వింత అయిన శక్తినీ, సౌందర్యాన్నీ సమకూర్చుకుంటారు ఈవిధంగా వస్తువుల్లోనూ, శిల్పంలోనూ నవ్యతను ప్రదర్శించే సాహిత్యమే నిజమైన ఆధునిక సాహిత్యం అనిపించుకో గలుగుతుంది.

ఇక ఆధునిక సాహిత్య ప్రయోజనాలను పరిశీలించుకుంటే అనాదినుంచీవస్తున్న సాహిత్య దర్శనాల మీద ఆధారపడినట్లుగా కనిపిస్తాయి. కావ్య ప్రయోజనాలు అన్ని కాలాలలోనూ విశ్వశ్రేయమే. లోకహితనిష్ఠతోనే అత్యాధునికుల రచనలు కూడా కదలుతూవుంటాయి. అన్ని లలిత కళల మాదిరిగా సాహిత్యం కూడా శక్తిని ఆశ్రయించుకుని ప్రతివిధమైన పరిసరంలోవున్న సమాజంపైన తన ప్రభావాన్ని ప్రసరిస్తూ వుంటుంది. వ్యక్తిత్వ ప్రకటనతోనే

(ప్రక్కపుట తరువాయి)

ఆ భవనం తయారవడం. దానికైన ఖర్చంతా విరాళాలుగా వచ్చిపడడం జరిగిపోయాయి. సిస్టర్ డల్సి ఆశ్రయమిచ్చిన పీడిత ప్రజలందరికీ యిప్పటికి సరియైన స్థావరం ఏర్పడిందన్న మాట. సిస్టర్ డల్సి స్వయంగా బయలుదేరి రోడ్లమీద రోగంతో పడివున్న వారిని నిరాశ్రయులని తన ఆస్పత్రికి చేర్చేది. వారు ఆరోగ్యవంతులవగానే అక్కడే పనిచ్చి, వారి జీతాలను బ్యాంకిలో వేసుకునే ఏర్పాట్లు చేసింది ఇంకో సదుపాయం బహియాలోని బ్యాంకి అధికారి యీ పనివారిలో ఒక సంవత్సర గడువులో అందరికన్నా ఎవరు ఎక్కువ సొమ్ము జాగ్రత్త పెట్టితే వారికి ప్రత్యేక బహుమతినిచ్చే ఏర్పాటు చేశారు.

1961 వ సంవత్సరంనాటికి సిస్టర్ డల్సి సేవాతత్పరత ఆమె సాధించిన ఘనత, దేశం నలుమూలలా వ్యాపించాయి. షికాగోలోని డాక్టర్ ఫ్రాంక్ రైలా అనే వైద్యుడు ఎంతో మంచి రాబడి వదిలేసి సిస్టర్ డల్సి స్థాపించిన ఆర్బెర్గ్ ఆస్పత్రిలో సేవచేయాలని సంకల్పించుకున్నాడు

ఆమె సేవాతత్పరత యిలా ఎంతమందికో ఆదర్శప్రాయమైంది. బహియా పురజనులు. అక్కడ ఉండే ఉత్తర అమెరికావారు అంతా యీమె కార్యదీక్షకు అంజలి ఘటించి అడగకుండానే అన్ని అవసరాలు తీర్చేందుకు ఆదుకొన నిశ్చయించుకున్నారు బహియాలోని వర్తకులంతా కలిసి సిస్టర్ డల్సి యిల్లిల్లూ తిరిగి, సొంత సామగ్రులు సమకూర్చుకో నవసరం లేకుండా ఏ సరకుల్లో వ్యాపారం చేసేవారు ఆ సరకులు ఆమె శరణాలయానికి అందజేసే ఏర్పాటు చేశారు.

ఒక్కొక్కప్పుడు ఆహారం కాని డబ్బుకాని సకాలంలో అందనప్పుడు కూడా సిస్టర్ డల్సి అధైర్యపడేది కాదు. దయామయుడైన ఆ భగవంతుడే దారి చూపుతాడనే గట్టి నమ్మకంతో తన పనులు చూసుకోటానికి వెళ్ళిపోయేది.

ఆస్పత్రిలోనే కాక బైటనుంచి వచ్చే పిల్లలకుకూడ వైద్యసదుపాయాలు ఏర్పాటు చేసింది. మురికివాడల లోని పిల్లలకు, రోజూ పాలు సరఫరా చేసేందుకు నాలుగు కేంద్రాలను స్థాపించిందామె.

ఈవిధంగా సంవత్సరానికి సుమారు [illegible] వేలమందికి సహాయపడుతోంది సిస్టర్ డల్సి శరీరశ్రమ ఎంతైనా సహించి ఓర్చి. పనులన్నీ స్వయంగా చూసుకుంటుంది. ఈ కార్యభారానికి తట్టుకో లేక మంచమెక్కే స్థితికి వచ్చినప్పుడు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని, మంచం దిగకూడదని డాక్టరు కట్టుదిట్టం చేశాడు. కాని అన్ని కట్టుబాట్లు మూణ్ణాళ్ళతో మూలబడ్డాయి. మూడో రోజే యథాప్రకారంగా తన సేవాధర్మాన్ని నిర్వహించాలని తయారైపోయింది. "నా సహాయం కావల్సిన వారు యింతమంది ఉండగా నేను ఎలా విశ్రాంతి తీసుకోగలను"…. అంటూ తన పనిలో మునిగిపోయింది సిస్టర్ డల్సి.

దయ, సేవాతత్పరత. పరోపకార పారీణత, మనోనిశ్చలత, కార్యదక్షత దైవచింతన—యీ సద్గుణాలు కలిపి కరిగించి మూసలో పోసిన కరుణామయి సిస్టర్ డల్సి.

సాహిత్యం చెయ్యదలచుకున్న వ్యాపారం ముగిసిపోదు. సహజ ప్రవాహాన్ని బట్టి తాను కొంత మారుతూ తన ప్రభావం చేత సమాజాన్ని సంస్కరిస్తూ అగ్రశ్రేణికి చెందిన సాహితీ స్రష్టలోకానికి నాయకత్వం వహిస్తూ వుంటాడు. ఉత్తమ రచయితలు చూపిన వెలుగుదారుల్లో లోకం ముందడుగు వేస్తూ వుంటుంది. ప్రతిభావంతుడైన కవి దర్శించిన ఈనాటి ఉజ్జ్వలస్వప్నం రేపు నిజమైన యదార్థరూపం పొంది లోకాన్ని ఉత్తేజపరుస్తుంది. ఈలోకాన్ని శోభామయంచేసి మానవుల్లో నిద్రాణమైన ఉత్తమాంశాలను మేలుకొలిపి సమగ్రంగా వికసించేట్లు చేయటమే ఆధునిక సాహిత్య ప్రయోజనం. "నాగీకం సోదరులంతా పంచుకునే వెలుగుల శవ్వల జడిగా" సాగాలనే ఆధునిక కవి వైతాళికం తాను రాస్తున్నది మానిషాద గీతంలో వున్నదే అంటున్నాడు. ఈ ప్రయోజనం సాధించటంకోసం సాహితీ స్రష్ట మానవులలో కారుణ్యాన్ని పెంపొందించి, స్వానుభూతిని విస్తరింపజేసి అహంకారం ఏర్పరిచే సంకుచితత్వాన్నీ అడ్డుగోడలనూ పూర్తిగా పడగొట్టాలని ప్రయత్నిస్తాడు. ప్రేమ భావమే అన్ని సూత్రాలకీ మూలకందము అని కవి చేసిన ప్రతిపాదన ఆధునిక సాహిత్యానికి పరమసూత్రం. గాఢంగా ప్రేమించిన వస్తువుతోనే మనిషి సన్నిహిత సంబంధాన్ని కోరుకుంటాడు. అనంతమైన విశ్వంలో వున్న ప్రతి వస్తువులోనూ అటువంటి ప్రణయ సంబంధం ఏర్పరుచుకుంటూ మానవుడు విశ్వమయుడు కావాలనేది ఆధునిక సాహిత్యపు మహదాశయం. ఈ ఆశయ సిద్ధికి Tolstoy చెప్పినట్లు మానవుల సోదరత్వమూ, ఈశ్వరుని పితృత్వమూ అనే రెండు ఉన్నత సత్యాలను ప్రతిపాదించటానికి ఆధునిక సాహిత్యం ప్రయత్నం చెయ్యాలి. తనలో వున్న సత్యమే అంతటా పరివ్యాప్తమై వున్నదనీ, అంతటా స్పందిస్తున్న దివ్య శక్తే తనలో వెలుగొందుతున్నదనీ బాగా గ్రహించిన రచయిత దృష్టికి తెరలూ, పొరలూ అడ్డురావు. ఆ రచయిత భావించే లోకంలో అరలూ, ఇరులూ, చెరలూ వుండనే వుండవు. ఈ దర్శనంవల్ల ప్రభావితమైన సాహిత్యం ఆధునికమైనప్పటికీ సర్వకాలాలకూ సర్వజనులకూ వర్తించే శాశ్వత సత్యాలను ప్రకటించ గలుగుతుంది. ఆంగ్లకవి, టి. యస్. ఎలియట్ కళ్ళకు ఆధునిక యాంత్రిక నాగరికత ఒక అంతులేని నిస్సారమైన ఊషరక్షేత్రంగా తోచింది. కాని ఆ మరుభూమిని సస్యశ్యామలం చేయగల శక్తులు దయ, ఆత్మనిగ్రహం, ఆత్మనివేదనం మానవుల్లో నిక్షిప్తమైవున్నాయనే సత్యాన్ని, ఆ మహాకవి గ్రహించాడు. ఈనాటి యాంత్రిక నాగరికతవల్ల మానవుడి మెదడు పదునెక్కి, కోమలభావాలకు ఆలవాలమైన హృదయం నీరసించిపోవటంవల్ల మానవ వ్యక్తిత్వం రెండు ముక్కలుగా తునిగిపోయింది. ఈ రెంటినీ మళ్ళీ అతికించి సమగ్రమానవ వ్యక్తిత్వం వికసిల్ల జేయటం ఆధునిక సాహిత్య ప్రయోజనాల్లో ముఖ్యమైనదని Eliot అభిప్రాయం. కిందటి శతాబ్దపు సాహిత్యం ఆవేశానికి ఎక్కువ ప్రాముఖ్య మిచ్చింది. మన శతాబ్దంలో కొందరు ఆలోచనకే ప్రాధాన్యం వుండాలంటారు. కాని ఈ రెండు శక్తుల సమన్వయంవల్లనే సంపూర్ణ మానవ వ్యక్తిత్వం వికసించగలదు. మెదడునుంచి బయలుదేరిన ఏ సిద్ధాంతమైన ఆవేశంతో రంగరించి అనుభవంతో సమన్వయించుకున్నప్పుడే సాహిత్యంలో రసస్ఫూర్తి పొందుతుంది. అందువల్ల ఆధునిక సాహిత్యం శుష్క సిద్ధాంత ప్రతిపాదనతో తృప్తిచెందకూడదు. జీవితానికి ఒక ప్రతిభావంతమైన వ్యాఖ్యానంగా రూపొందాలి

సమగ్ర మానవ వ్యక్తిత్వం

కాని కొందరు ఆధునిక రచయితలు ఉన్నత లక్ష్యాలను విస్మరించి మానవులలో విద్వేషమూ అసూయా అశాంతీ రెచ్చగొడుతూ వుంటారు. మరికొందరు మనిషిలోని పశుప్రవృత్తులు పడగలు విప్పుకునేట్లు ఇంద్రియాలను ఉద్రేకపరిచే రచనలు చేస్తారు ఇటువంటి రచనలు తాత్కాలికమైన ప్రయోజనాలను సాధించవచ్చు. ఆ రచయితలకు ప్రఖ్యాతి రావచ్చు. శాశ్వతమైన స్థానం అటువంటి రచనలకు సాహిత్య ప్రపంచంలో లభించదు. చిరంతనమైన సత్యాలను ప్రతిపాదించే సాహిత్యమే కలకాలం నిలుస్తుంది. శాంతినీ మైత్రినీ ప్రబోధించే రచనలే ఉత్తమ సాహిత్య ప్రయోజనాన్ని సాధించగలవు ఉన్నతమైన అభిరుచులను కించపరిచే రచనలు ప్రమాదకరమైనవి. సామాన్యుణ్ణి ఎంతో గాఢంగా ప్రేమించే ఆధునిక కవికూడా 'ప్రజాస్వామ్యాన్ని అంగీకరిస్తూనే, మెజారిటీకి అందని భావాలని వెదకాలి, అప్పుడే ఆ మైనారిటీ వోటు, ప్రజా హృదయంలో ఆక్రమించుకుంటుంది చోటు' అంటున్నాడు. విజ్ఞులైన అల్పసంఖ్యాకులే (Intelligent Minority) చరిత్రను సృష్టించగలరంటాడు ఒక ప్రముఖ చరిత్రకారుడు. 'Divine average' not the mean flat average' అంటాడు వాల్ట్ విట్మన్. సామాన్య మానవుణ్ణి ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళాలిగాని రచయిత కిందికి దిగజారిపోకూడదంటాడు. ఈ లక్ష్యాన్ని మరువకుండా ఆధునిక రచయిత అందరూ అనుకునే అభిప్రాయాలనే అందరూ చెప్పలేని రీతిలో ప్రకటించటానికి ప్రయత్నించాలి. "What has often been felt but never so well expressed" అన్న వాక్యం ఎంతో సత్యాన్ని ఉత్తమ సాహిత్యాన్ని నిరూపిస్తుంది

అంతేకాని పసరంలాగా పడివున్న సమాజాన్ని జోరీగలాగా కుట్టి లేపాలనుకోటం, స్తబ్దంగా వున్న మనుషులను విద్యుదాఘాతంవల్ల చటుక్కున కదిలించి ఆలోచింప జేయాలనుకోవటము చాలా స్వల్పమైన ప్రయోజనాలు.

రోమాం రోలాం అన్నట్టు సాహిత్యం ఒక బంగారు నిచ్చెన, ఒక కొన నేలమీదా రెండోది మబ్బుల్లో. దీని మెట్లమీద దివ్యాంశలు నేలకు దిగివస్తుంటే, మంటి నుంచి మానవులు మింటికి ఎగబాకుతూ వుంటారు. భగవంతుని లోని మానవత్వమూ, మానవుని లోని దివ్యత్వమూ ప్రస్ఫుటం చెయ్యటమే ప్రాచీన సాహిత్యానికి, ఆధునిక సాహిత్యానికీ ఆగామి సాహిత్యానికీకూడా పరమ ప్రయోజనం.

వాణి

ఆకాశవాణి ప్రచురణ

ప్రతి నెలా 7, 22 తేదీలలో వెలువడును.

విడిప్రతి వెల 31 పైసలు


Printed at Arutperunjothi Press, Madras-1—Edited and Published by the Station Director, All India Radio, Madras-4.




ప్రొ॥ సిసిర్ కుమార్ ఘోష్: 'అరవిందో పద్యాలు' అను విషయంపై ఆంగ్ల ప్రసంగం (బెంగళూర్, ఆగస్టు 15)



సత్యం శంకరమంచి: నిర్వహణ: "నేసర్వం చేసుకొన్న గాంధీజీ" అను విషయంపై పరిచయం కార్యక్రమం (విజయవాడ, ఆగస్టు 9)



వి. సరస్వతి: వీణ
(హైదరాబాద్, ఆగస్టు 8)



"వ్యవసాయ సమాచార" అను విషయంపై చర్చలో పాల్గొన్నవారు (ఎడమనుంచి) విశ్వనాథన్, ఎస్. కె. వారియర్, ఎ. వి. షణ్ముఖం, ఎస్. కె. శర్మ (ఇటీవల బెంగళూరు కేంద్రంనుండి ప్రసారితము)



రాధ, జయలక్ష్మి: గాత్రం (మద్రాస్, ఆగస్టు 1)



ప్రభా అత్రే: గాత్రం (హైదరాబాద్, ఆగస్టు 7)

Regd. No. M. 5404

స్వాతంత్ర్యదినోత్సవ సందేశం (అగస్టు 15)




తమిళనాడు ముఖ్య మంత్రి శ్రీ ఎం. కరుణానిధి





ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి



స్వాతంత్ర దినోత్సవ సందర్భంలో తమిళనాడు గవర్నరు సర్దార్ ఉజ్జల్‌సింగ్ సైనిక మర్యాదలు స్వీకరించు దృశ్యం (రూపకం, మద్రాస్, అగస్టు 15)



మైసూరు ముఖ్య మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్